## చాదర్‌ఘాట్ సీఐగా సైదులు

సీఐ సైదులును సన్మానిస్తున్న నాయకులు

**చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 29:** చాదర్ ఘాట్ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా సైదులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. గోపాలపురం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహించిన సైదులు బదిలీ పై చాదర్‌ఘాట్ సీఎస్‌కు వచ్చారు. పీఎస్ డీఐ, ఎస్ఐతో పాటు పాతమలక్ పేట బీఆర్ఎస్ ఇన్‌చార్జి పగిళ్ల నర్సింగ్ సీఐ సైదులుకు శుభాకాంక్షలు తెలిపారు.

## మార్చి 30న వేంకటేశ్వర దేవస్థాన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

ఆదిత్యనగర్‌కాలనీలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న చైర్మన్ మోహన్‌రెడ్డి తదితరులు

**మన్సూరాబాద్, ఫిబ్రవరి 29:** మన్సూరాబాద్ ఆదిత్యనగర్‌కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవస్థాన జీర్ణోద్ధరణ ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవాలను మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టు చైర్మన్ టి.మోహన్‌రెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహోత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ట్రస్టు చైర్ పర్సన్ టి.సంతోషికుమారి, సభ్యులు రవి కుమార్, జీకేగుప్త, నాగరాజు, నాథముని రెడ్డి, సూర్యనారాయణ మూర్తి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## వృద్ధుడు అదృశ్యం

**మాదన్నపేట, ఫిబ్రవరి 29:** ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వృద్ధుడు కనిపించక పోయిన సంఘటన సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాలు.. ఈద్ బజార్‌కు చెందిన మహ్మద్ ఖాసీం షరీఫ్(80) ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికినా కనిపించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

# ముంపునకు శాశ్వత పరిష్కారం

- ఎస్ఎన్‌డీపీ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- పనుల్లో వేగం పెంచాలి..
- 1వ డివిజన్ పర్యటనలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



ఎస్ఎన్‌డీపీ నాలా పనుల పరిశీలనలో స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**బడంగ్‌పేట, ఫిబ్రవరి 29:** ఎస్ఎన్‌డీపీ నిధులతో చేపడుతున్న నాలా పనులు పూర్తి అయితే ముంపు సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్‌లో వరలక్ష్మినగర్, సాయిబాలాజీ, సాయి కృష్ణ కాలనీల్లో జురుగుతున్న ఎస్ఎన్డీపీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. నాలా పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యలను కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముంపు కాలనీల్లో ప్రజా సమస్యలను పరిష్కరించడానికే యుద్ధ ప్రాతి పాదికన గతంలో నిధులు కేటాయించామని గుర్తు చేశారు. వర్షం వస్తుందంటేనే ముంపు ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడిపే వారన్నారు. ఎప్పుడు ఇల్లు ఖాళీ చేయవలసి వస్తుందోనని భయపడే వారన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ దృష్టికి ఈ సమస్యలను తీసుకపోయి నిధులు మంజూరు చేయించానని చెప్పారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా పనుల్లో కొంత జాప్యం జరిగిందన్నారు. ఇక నుంచి అలా కాకుండా త్వరగా పనులు పూర్తి చేయించాలన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. పనులు జరుగుతున్న ప్రాంతంలో అధికారుల పర్యవేక్షణ తప్పని సరిగా ఉండడాలన్నారు. వర్షాకాలం లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా పనులు పెండింగ్‌లో ఉండకూడదన్నారు. త్వరగా పనులు పూర్తిచేస్తే ముంపు ప్రాంతాల ప్రజలు సంతోషం పడుతారన్నారు. నాలాల కోసం గోతులు తీసి నెలలుగా ఉంచడం వల్ల కాలనీల్లో ప్రజలు ఇబ్బందులు పడుతారన్నారు. అధికారులు త్వరగా పనులు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. అభివృద్ధి విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, సూర్ణగంటి అర్జున్, బీఆర్ఎస్ నాయకులు పెద్దబావి ఆనంద్‌రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, బీమిడి జంగారెడ్డి, అధికారులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## మీర్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడిగా బల్‌రాం

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడిగా బల్‌రాంను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఎమ్మెల్యే సబిత చేతులమీదగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్‌లో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. గతంలో పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజలలోకి తీసుక పోవాలన్నారు. కార్యక్రమంలో మేయర్ దుర్గాదీప్‌లాల్‌చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, రాజు, నాగరాజు, వీరరాఘవరెడ్డి, లక్ష్మిసంతోష్ రెడ్డి, మన్మంత్‌రావు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ అధ్యక్షుడు బల్‌రాంకు నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సబిత

## ఎంవీఎస్ఆర్‌లో అంతర్జాతీయ సదస్సు

సదస్సులో ప్రసంగిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ

**బడంగ్‌పేట, ఫిబ్రవరి 29:** బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో డేటా అక్విసిషన్ ప్రాసెసింగ్, కమ్యూనికేషన్ 24 అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును గురువారం ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ పి.లక్ష్మీనారాయణ ప్రారంభించారు. మాతృశ్రీ ఎడ్యూకేషన్ సొసైటీ చైర్మన్ కేవీఆర్ కశ్యప్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. హెచ్‌వోడీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో డ్యాస్కామ్, 24 కమిటీని అభినందించారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. డాటా విశ్లేషణ అన్ని దశల్లో పురోగతి, ప్రాసెసింగ్, కమ్యూనికేషన్ సముపార్జనతో సెన్సార్లలో పురోగతి ఉంటుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మెషన్, డీప్ లెర్నింగ్‌పై చర్చించారు. కార్యక్రమంలో డాక్టర్ సంధ్య, కార్యదర్శి కేపీ శ్రీనివాస్‌రావు, కళాశాల ప్రిన్సిపల్ కనదుర్గ, వైస్ ప్రిన్సిపాల్ మూర్తి, సంధ్య, రాజేశ్, కులకర్ణి, డి.శిరీష, జూపుడి సుధాకర్, వాసుదేవరావు, పార్థసారధి, ఉమాదేవి, డాక్టర్ సుధా, డాక్టర్ సురేశ్, లోఖండే, వెంకటదాస్, తదితరులు ఉన్నారు

## మల్లికార్జున ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు



ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరై పూజలు నిర్వహిస్తున్న పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

**మన్సూరాబాద్, ఫిబ్రవరి 29:** నాగోల్ డివిజన్ గణేశ్‌నగర్‌కాలనీలోని మల్లికార్జున స్వామి ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆంజనేయస్వామి, నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, మల్లికార్జునరావు, నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి, మోహన్, అరుణ, జలంధర్‌రెడ్డి, వెంకట్‌రావు, వెంకటేశ్, దామోదర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు కమిటీ సభ్యుడు మహ్మద్ సయీద్ పాషా జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కేక్‌ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హస్తినాపురం బీఆర్ఎస్ అధ్యక్షుడు అందోజు సత్యంచారి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.
**– వనస్థలిపురం, ఫిబ్రవరి 29**

## 'సీవీ రామన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి'

**బడంగ్‌పేట, ఫిబ్రవరి 29:** మారుతున్న కాలనీకి అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలని స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కళాశాలలో సీవీ రామన్ జయంతి సందర్భంగా సైన్స్ డే నిర్వహించారు. విద్యార్థులకు సైన్స్, గణిత శాస్త్రంలో కార్నివాల్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. రామన్ చేసిన పరిశోధనలపై విద్యార్థులు అధ్యాయనం చేయాల్సిన అవసరముందన్నారు. విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని గొప్ప పరిశోధనలు చేసి శాస్త్రవేతలు కావాలన్నారు. దేశానికి గొప్ప పేరు ప్రతిష్టలు తీసుక రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ సత్యనారాయణ, డాక్టర్ ఎస్.మనోహర్, ప్రిన్సిపల్ వెంకటకృష్ణ, డీన్ మహేశ్వర్, గిరిధర్, పి.గాయిత్రి, పావని తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి తదితరులు

## ఉపాధి కూలీలకు వసతులు కల్పించాలి

రాచలూరులో ఉపాధి కూలీలలతో మాట్లాడుతున్న శ్రీలత

**కందుకూరు, ఫిబ్రవరి 29:** జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పనిచేసే చోట వసతులను కల్పించాలని రంగారెడ్డి జిల్లా డీఆర్‌డీఓ శ్రీలత తెలిపారు. మండలంలోని రాచలూరులో ఉపాధి పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ.. పని దినాలను సక్రమంగా వినియోగించుకుంటున్నారా అని అడిగారు. కూలీలు పనిచేసే స్థలంలోనే తాగునీరు, షెడ్ నెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం బేగంపేట్‌లో వననర్సరీని తనిఖీ చేశారు. ఖాళీ బెడ్స్‌లో నీడను ఇచ్చే మొక్కలతో పాటు అవెన్యూ ప్లాంట్స్ పెంచాలని సూచించారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీడీ సక్రియ, కార్యదర్శి సెల్వమణి, ఈసీలు, టీఏ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సరిత

**కందుకూరు, ఫిబ్రవరి 29:** గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత కోరారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మిషన్‌భగీరథ డీఈ జగన్‌మోహన్‌రెడ్డి కలిసి ఆమె మాట్లాడారు. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగతుందని, గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. వేసవి సమీపిస్తున్నందున గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా పంచాయతీ కార్యర్శులు చొరువతీసుకోవాలని కోరారు. పైపులైన్ల సమస్యలు వస్తే వెంటనే పరిష్కారించాలని సూచించారు. మిషన్ భగీరథ నీటిని నల్లాల ద్వారా ఇంటింటికీ సరఫరా చేస్తున్నామని తెలిపారు. లీకేజీ వంటి ఇబ్బందులను గుర్తించి పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో గ్రిడ్ ఏఈ అరుణ్, గ్రామాల పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడికి శుభాకాంక్షలు

**కందుకూరు, ఫిబ్రవరి 29:** రాష్ట్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి మర్యాద పూర్వకంగా గురువారం ఆయనను కలిసి శాలువాతో సన్మాంచారు. అనంతరం అభివృద్ధికి నిధులను మంజూరుచేయాల్సిందిగా కోరడంతో అందుకు ఆయన అంగీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## దొంగలు అరెస్టు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 29:** చోరీలు చేస్తూ తప్పించుకు తిరుగుతున్న పాత నేరస్తులను అరెస్టు చేసిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్ దేవ్ కథనం ప్రకారం.. ఇటీవల అయ్యప్పనగర్‌లో చోరీ జరిగినట్లు పోలీసులకు యజమాని ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు బుధవారం వాహనాలను తనిఖీలు చేస్తుండగా అటుగా వచ్చిన హైదరాబాద్ శాలిబండకు చెందిన పాత నేరస్తుడు మహమ్మద్ అవేజ్ అహ్మద్, 2005 లో చోరీలు చేసి జైలుకు వెళ్లివచ్చాడు. 2016 మేడిపల్లి, 2016 కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీలు చేశారు. అల్వాల్‌లో తనిఖీలు చేస్తుండగా బైక్‌పై అటు గా వచ్చిన అవేజ్ అహ్మద్, సరూర్‌నగర్‌కు చెందిన సలీమ్ బీన్‌ను ప్రశ్నించడంతో చోరీలు చేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ఇద్దరిని రిమాండుకు తరలించారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**ఘట్‌కేసర్:** ఏదులాబాద్ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. 35-40 గల వ్యక్తిగా గుర్తించారు. చామన్‌చాయ రంగుకలిగి ఉండి ముస్లిం వ్యక్తిగా పేర్కొన్నారు. మృతుడు గోధుమ రంగు షర్టు, నల్లరంగు జీన్స్‌ప్యాంటు ధరించి ఉన్నాడు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని గాంధీ దవఖానకు తరలించారు.

## హక్కుల అవగాహన సదస్సుకు అధికారుల గైర్వాజరు

అవగాహన సదస్సులో పాల్గొన్న అధికారులు, స్థానికులు

**సైదాబాద్, ఫిబ్రవరి 29:** సైదాబాద్ డివిజన్ శంకేశ్వరబజార్‌లో గురువారం పౌరహక్కుల అవగాహన సదస్సును నిర్వహించారు. సైదాబాద్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హరిబాబు, సివిల్ సప్లై ఇన్‌స్పెక్టర్ లతీఫ్‌ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పేదలకు సంక్షేమ ఫలాలు దక్కేవిధంగా చూడాలన్నారు. అయితే పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించేందుకు అధికారులు చొరవ చూపటంలేదని, పేరుకు మాత్రమే కొనసాగిస్తూ చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు ఆరోపించారు. అధికారులకు చిత్తశుద్ధి లోపించి తమ ఇష్టానుసారంగా సదస్సులను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. సదస్సుకు జీహెచ్ఎంసీ, పోలీస్ విభాగాల అధికారులు గైర్హాజరు కావటం పట్ల అగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా సుగుణ, బస్తీ నాయకులు ఎడవెల్లి నర్సింహ, చంద్రయ్య, హనుమంతు పాల్గొన్నారు.

## 'ఇండ్ల స్థలాలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి'



ఎన్టీఆర్‌నగర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బస్తీవాసులు

**ఆర్కేపురం, ఫిబ్రవరి 29:** మహేశ్వరం ఎన్టీఆర్‌నగర్ బస్తీలో నివాసించే పేదలకు ప్రభుత్వం వెంటనే ఇండ్లను క్రమబద్ధీకరణ చేయాలని ది ఆర్బన్ హట్స్, స్లమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ ట్విన్ సిటీస్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. గురువారం ఎన్టీఆర్‌నగర్ చింతచెట్ల వద్ద బస్తీవాసులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సర్వే నంబర్ 9/1లో దాదాపు 45 ఎకరాల్లో 1986 నుంచి 3వేల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని తెలిపారు. దశాబ్దాలుగా ఇండ్ల పట్టాలను రెగ్యులర్ చేస్తామని రాజకీయ పార్టీలు హామీలు ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చలేదని బస్తీవాలు ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల క్రమబద్ధీకరణ జరిగే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్‌నగర్‌లోని ఇండ్లను రెగ్యులరైజేషన్ చేస్తామని చెప్పారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని గుర్తుచేశారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి ఎస్సీ, బీసీ, మైనార్టీవర్గాలకు న్యాయం జరిగేలా కృషిచేయాలని కోరారు. ప్రభుత్వ అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని అన్నారు. లేదంటే నగరంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బస్తీవాసులు సామల చంద్రయ్య, శంకర్ మహారాజు, పోచయ్య, యాదయ్య, మహ్మద్ అజీమ్, చింతల శోభరాణి, ఎండీ రియాజ్, సయ్యద్ అజీబాబు, సుజాత, శారద, మాడపాటి గౌరి, సురేశ్, మోసిన్, లక్ష్మి, మేడి పుష్ప, సత్తమ్మ, సహినాబేగం, నకిరేకంటి శారద తదితరులు ఉన్నారు.

## పేద పిల్లలకు ఆయుర్వేద మందుల పంపిణీ

చిన్నారులతో డాక్టర్ ఆనంద్

**బడంగ్‌పేట, ఫిబ్రవరి 29:** ఢిల్లీ రెసిడెంట్ మెడికల్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న తెలుగు డాక్టర్ ఆనంద్.. కరంపురా ప్రాంతంలో పేద విద్యార్థుల ఆరోగ్యాన్ని పరీక్షంచారు. అవసరమైన వారికి శ్వాస సంబంధిత, రక్తహీనత, చర్మరోగాలకు సంబంధించి ఆయుర్వేద మందులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆయుర్వేద పద్ధతులు, గృహ చిట్కాలు, వ్యాధి నిరోధక శక్తిని పెంచుకునే విధానాలు వివరించారు.

## సేమియా కంపెనీలో మున్సిపల్ డీఈ సోదాలు

**చంపాపేట, ఫిబ్రవరి 29:** చంపాపేట డివిజన్ పరిధిలోని ముస్లీం బస్తీలో జనత ఫుడ్స్ కంపెనీలో మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు సోదాలు నిర్వహించారు. కంపెనీ నిర్వాహకుడు రిజ్వాన్ జనానీ సేమియా తయారీ కంపెనీ నడుపుతున్నాడు. అయితే కొన్నేండ్లుగా సేఫ్టీ రూల్స్‌కు విరుద్ధంగా నిర్వహిస్తున్నాడని స్థానిక కార్పొరేటర్ వంగ మదుసూధన్‌రెడ్డి ఇచ్చిన సమాచారంతో గురువారం ఎల్బీనగర్ సర్కిల్ డీఈ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి కంపెనీలో సోదాలు నిర్వహించారు. కంపెనీ ఫైర్‌సేఫ్టీ లేకుండా కొనసాగించడం చట్టవిరుద్ధమని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పొంగుతున్న డ్రైనేజీ

- మురుగుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- తాత్కాలిక మరమ్మతులతో సరిపెడుతున్న అధికారులు
- డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించండి: కాలనీలవాసులు

**ఎల్బీనగర్, ఫిబ్రవరి 29:** కాలనీలు, బస్తీల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతతో మురుగు రోడ్లపై పారుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కొత్తపేట డివిజన్‌లోని మోహన్‌నగర్ బస్తీతో పాటుగా కమర్శియల్‌టాక్స్ కాలనీల్లో డ్రైనేజీ పొంగిపొర్లుతోంది. సమస్య వచ్చినప్పుడల్లా జలమండలి అధికారులు మరమ్మతులు చేయడం తప్ప, శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచించడం లేదు. దీంతో బస్తీవాసులు, కాలనీవాసులు నిత్యం తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. కమర్శియల్‌టాక్స్ కాలనీ రోడ్ నంబర్-3లో డ్రైనేజీ పైపులైన్ మంజూరైనప్పటికీ పనులు చేపట్టడంలో ఆలస్యం జరుగుతోంది. దీంతో కాలనీవాసులు ప్రతిసారి డ్రైనేజీ పొంగిపొర్లిన సమయంలో మురుగు ప్రవహించి రోడ్లపై ప్రయాణం కూడా ఇబ్బందిగా మారుతోంది. అధికారులు వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రధానంగా సీటీఓకాలనీలో నూతన డ్రైనేజీ లైన్లు వేయడంతో పాటుగా మోహన్‌నగర్ బస్తీలో డ్రైనేజీ సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మోహన్‌నగర్ పాత గ్రామంలో రోడ్లపై పారుతున్న డ్రైనేజీ మురుగు

## సాయిబాబా మందిరంలో అన్నదానం

సాయిబాబా మందిరంలో అన్నదానం చేస్తున్న ప్రతినిధులు

**చంపాపేట, ఫిబ్రవరి 29:** చంపాపేట డివిజన్ రాజిరెడ్డినగర్‌లోని సాయిబాబా మందిరం ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ చేశారు. ప్రతిగురువారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా దాత చల్లంరెడ్డి పూర్ణిమ నారాయణరెడ్డి దంపతుల కుమారుడు వెంకటవరుణ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మందిరంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికి అన్నదానం చేశారు. ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య సంఘం చంపాపేట డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి బచ్చు మహేశ్‌గుప్త హాజరై ప్రసాద వితరణ ప్రారంభించారు. కార్యక్రమంలో మందిర కమిటీ చైర్మన్ అనంతలక్ష్మి, నాయకులు సుదర్శన్, జూలూరి చంద్రశేఖర్, రవీందర్‌గుప్త, సాయి కృష్ణ, జీవీ రాములుగుప్త, మధుగుప్త, చీకటి మల్ల లోకేశ్, తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION: RANGA REDDY DISTRICT: AT: L.B.NAGAR**
**C.C.No. 39 of 2023**
**Between:**
Toomganti Srinivas
...Complainant
And
Sanjeevani Ayurvedic Center
...Opp.Party
To
Sanjeevani Ayurvedic Center, Rep its by authorized signatory, #G 4, Shilpi Chaitanya, Chaitanyapuri, Hyderabad. 500060.
Cell No.90631 37617
Take notice that the complainant herein has filed the above consumer case under the Consumer Protection Act, 2019 against you. The said case is posted to 02-04-2024 for your appearance. Hence you are hereby directed to appear before the above Hon'ble Commission on 02-04-2024 at 10:30 □.M. by person or through an Advocate failing which the matter will be decided in your absence.
**//BY ORDER OF THE HON'BLE COURT//**
**M/s. G.USHA RANI,** Advocate, G-8, CSR Estates, Plot No.42, HUDA Complex, Saroornagar, Hyderabad - 500035. **Cell No. 9848665740**
Counsel for the Complainant